AUM SRI SAI RAM

# Sri Sathya Sai Seva Organisations
## Andhra Pradesh

**సర్క్యులర్ సంఖ్య 26/SP/AP** **తే24.08.2022ది**

ఆత్మీయ సాయి సోదర సోదరీమణులందరికీ సాయిరాం !

భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో, స్వామి వారి శత జయంతి ఉత్సవములలో భాగంగా అన్ని విభాగముల కార్యక్రమముల ద్వారా స్వామి వారి సందేశ వ్యాప్తిని చేయవలసిన బాధ్యత మనందరిపై ఉన్నది. ఇందులో భాగంగా ఆంధ్ర రాష్ట్ర విద్యా విభాగము తరపున మానవతా విలువలతో కూడిన శ్రీ సత్యసాయి విద్యా విధానము యొక్క విశిష్టతను తెలియజేస్తూ మీ మీ ప్రాంతములలోని విద్యా సంస్థలలో అంటే ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలలు మరియు డిగ్రీ కళాశాలలోని విద్యార్థులకు ప్రత్యేక వ్యాస రచన పోటీలు నిర్వహించదలచాము. ఈ కార్యక్రమము యొక్క ముఖ్య ఉద్దేశ్యము ఆయా విద్యా సంస్థలలో ఈనాటి ఆధునిక విద్యతో పాటు మానవతా విలువల యొక్క ఆవశ్యకతను వివరిస్తూ అటు విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు మరియు ఆయా విద్యా సంస్థల యొక్క ఉపాధ్యాయులకు ఈ కార్యక్రమము తదుపరి మానవతా విలువల అవగాహన సదస్సులు నిర్వహించవచ్చును. దీని వలన శ్రీ సత్యసాయి బాలవికాస్ విద్యార్థులే కాకుండా దాదాపుగా విద్యాసంస్థలలోని విద్యార్థులందరికీ ఒక అవగాహన ఏర్పడుతుంది.

ఈ పోటీలు మూడు స్థాయిలలో ఈ క్రింద వివరించిన రీతిలో నిర్వహించబడతాయి.

- ఇందులో విద్యా విభాగ జిల్లా సమన్వయకర్తలు ముఖ్య భూమిక పోషించాలి
- ముందుగా సమితిస్థాయిలో, తర్వాత జిల్లాస్థాయిలో చివరగా రాష్ట్రస్థాయిలో ఉంటాయి. ఈ పోటీలలో కేవలం ఒక్క పర్యాయము మాత్రమే పాల్గొన్నచో సరిపోతుంది. ఇందులో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థుల యొక్క వ్యాసములను జిల్లా విద్యావిభాగ సమన్వయకర్తకు పంపవలెను. వారు ఇదే మాదిరి ఒక్కొక్క విభాగం నుండి మొదటి స్థానంలో నిల్చిన వారి వ్యాసములను రాష్ట్ర విద్యా విభాగ సమన్వయకర్తకు పంపాలి.
- ఆయా సమితుల ఆధ్వర్యంలో అక్కడ ఉన్నటువంటి పాఠశాలలకు ఒక కరపత్రం ద్వారా తెలియ చేయాలి. వారి వారి విద్యాసంస్థలలో కానీ, దగ్గరలో ఉన్న ఏదేని శ్రీ సత్యసాయి సేవా సమితి మందిరము /భజన కేంద్రం నందు మీ మీ ఆనుకూల్యమును బట్టి నిర్వహించుకోవచ్చు.
- ఒకవేళ వారి వారి విద్యా సంస్థల యందు ఈ వ్యాస రచన పోటీ నిర్వహిస్తున్నట్లయితే ఆ పట్టణంలో ఉన్నటువంటి సంస్థల సభ్యులు కొందరు పరీక్షను పర్యవేక్షించాలి. సెప్టెంబర్ మాసంలో 22-09-2022 న సమితి స్థాయిలో నిర్వహించి, జిల్లా సమన్వయకర్తలకు చేర్చాలని మనవి. ఇందుకు గాను మీకొక అప్లికేషను కూడా పంపడమైనది. అందులో హాల్ టికెట్ ద్వార పరీక్ష నిర్వహించాలి.
- అక్కడ వ్రాసిన/ అలాగే అన్ని సెంటర్ల ద్వారా వచ్చిన వ్యాసరచనల నుండి మొదటి, రెండు మరియు మూడవ స్థానములలో విజేతలను వేర్వేరుగా ప్రకటించవచ్చు. [పాఠశాల, జూనియర్ కళాశాల మరియు డిగ్రీ కళాశాలల వారీగా ]

- రాష్ట్ర స్థాయి వారు ఒక్కొక్క విభాగము నుండి మొదటి విజేతను ప్రకటిస్తారు.
- రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన వారికి , 23-11-2022 నాడు స్వామి వారి పుట్టు పండుగ సందర్భంగా ప్రశంసా పత్రంతో పాటు మెడల్ బహూకరించబడును.
- ఈ పోటీలో ఎక్కువ మంది విద్యార్థులు పాల్గొనునట్లు కన్వీనర్లు, జిల్లా విద్యా విభాగ సమన్వయకర్తలు, జిల్లా అధ్యక్షులు ఇతర విభాగముల సమన్వయకర్తలు సమిష్టిగా కృషి చేయవలెను. అవకాశం ఉన్నచో మన సంస్థ వారు ఆయా విద్యాసంస్థలలోని విద్యార్థులకు అంశమును గురించి కొంత శిక్షణను ఇవ్వవలెను.

<u>పోటీలలో పాల్గొనువారికి సూచనలు :</u>

- ఈ వ్యాస రచన తెలుగు మరియు ఆంగ్ల భాషలలో మాత్రమే అనుమతించబడును.
- వ్యాసరచనకు సంబంధించి ఒక్క అంశము మాత్రమే ఇవ్వబడును. దానిని బాగా తర్ఫీదు అయి పాల్గొన వలెను.
- వ్యాసరచనకు సమయం 90 ని.లు. ఇందులో ఉన్నత పాఠశాల విద్యార్థులు 750 పదాలకు, కళాశాల విద్యార్థులు 1200 పదాలకు మరియు డిగ్రీ కళాశాల విద్యార్థులు 1500 పదాలకు మించరాదు.
- వ్యాసరచనకు కావలసిన కాగితములను నిర్వాహకులు ఇస్తారు. కలము , కొన్ని రకముల స్కెచ్ లు మిగిలిన సామాగ్రి విద్యార్థులు సమకూర్చుకొనవలెను.
- పోటీ సమయమునకు అరగంట ముందే సిద్ధంగా ఉండాలి.ఖచ్చితంగా సమయమును పాటించి పోటీని సంతృప్తిగా పూర్తి చేయునట్లు తర్ఫీదు అవ్వాలి. ఎటువంటి అధిక సమయం అనుమతించబడదు.
- ఈ పోటీల ప్రధాన ఉద్దేశ్యం విద్యార్థులలో అంతర్లీనంగా దాగి ఉన్న ప్రతిభా పాటవాలను వెలికి తీయటమే తప్ప గెలుపు మరియు ఓటములు భగవంతుని ఆశీస్సులుగా భావించాలి.
- పోటీలలో పాల్గొనునప్పుడు తల్లిదండ్రుల, ఆయా ఉపాధ్యాయుల మరియు బాలవికాస్ గురువుల ప్రమేయం ఉండరాదు.
- సమితి స్థాయిలో, జిల్లా స్థాయిలో గెలుపొందిన మొదటి, రెండవ మరియు మూడవ స్థానాలలో ఉన్న విద్యార్థులకు బహుమతులు ఇవ్వాలి.
- సూచనలన్నింటినీ విధిగా పాటించాలి.

<u>అర్హత ( Eligibility) :</u>

- విద్యార్థులు ఆయా పాఠశాలలో/ కళాశాలలలో చదువుతున్నటువంటి తరగతి యొక్క Identity Card గుర్తింపు కార్డు కానీ లేదా ఆ తరగతిలో చదువుతున్నట్లు Study Certficate కానీ అందచేయాలి.
- పాఠశాలలో హాజరు కనీసం ఈ విద్యా సంవత్సరంలో 80 % ఉండాలి.
- మన మందిరములలో/ గృహములలో నిర్వహించు శ్రీ సత్యసాయి బాలవికాస్ విద్యార్థులు ఎవరైనా ఉంటే వారు కూడా ఆయా పాఠశాలల నుండి పాల్గొనవచ్చు.
- విద్యార్థులు ఒక్క సారి మాత్రమే పోటీలలో పాల్గొంటారు కనుక మీరు వ్రాస్తున్నటువంటి వ్యాసమును జాగ్రత్తగా అందముగా [నీట్ నెస్ ]ఉండునట్లు చూసుకొనవలెను. మీకు కావలసిన అలంకరణ సామాగ్రి స్కెచ్, గ్లిట్టర్ పెన్స్ వంటివి మీరే తెచ్చుకోవాలి.

పాల్గొనవలసిన విద్యార్థులు :

- ❖ ఉన్నత పాఠశాల విద్యార్థులు : 6 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు బాల బాలికలు
- ❖ జూనియర్ కళాశాల విద్యార్థులు : ఇంటర్మీడియట్, పాలిటెక్నిక్, ITI , కళాశాల విద్యార్థులు
- ❖ డిగ్రీ కళాశాల విద్యార్థులు : డిగ్రీ కళాశాలలు, ఇంజినీరింగ్, మెడికల్,D.Ed, B.Ed.,Pharmacy మొదలైన కళాశాల విద్యార్థులు.

వ్యాస రచన పోటీకి అంశములు :

- ♣ ఉన్నత పాఠశాల విద్యార్థులకు : మమకారముల పెన్నిధి మాతృమూర్తి – నా కృతజ్ఞత

  For High School Students: My gratitude to Mother, embodiment of affection.
- ♣ జూనియర్ కళాశాల విద్యార్థులకు : భారతీయ సంస్కృతి – ప్రత్యేకత

  For Junior college Students: Uniqueness of Indian Culture.
- ♣ డిగ్రీ కళాశాల విద్యార్థులకు : నా జీవిత లక్ష్యము తద్వారా దేశాభివృద్ధి.

For Graduation college Students: Accomplishing my aim leading to the Progress of India.

ఫలితములకు ఆఖరు తేదీ :

- ❖ సమితి స్థాయి ఫలితములు ప్రకటన : 10-10-2022
- ❖ జిల్లా స్థాయి ఫలితములు ప్రకటన : 20-10-2022
- ❖ రాష్ట్ర స్థాయి ఫలితములు ప్రకటన : 30-10-2022

మూల్యాంకనము గురించి వివరములు :

వ్యాస రచనలను మూల్యాంకనము చేయుటకు సంస్థలో పరిచయము ఉన్నవారు లేదా తెలుగు బాషా పరిజ్ఞానము కలిగి ఉన్నవారిని నిష్పక్షపాతంగా న్యాయ నిర్ణయం చేయగల వారిని ఎంచుకోవాలి.

| | | |
|---|---|---|
| ప్రారంభము / ఉపోద్ఘాతము – 10 మా.లు | విషయ వివరణ - 10 మా.లు | భాష -10 మా.లు |
| విషయ సమర్పణ విధానము - 10 మా.లు | ముగింపు - 10 మా.లు | మొత్తం - 50 మా.లు |

మన ప్రియతమ స్వామి వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులు మన అందరిపై సదా ఉండాలని, ఈ కార్యక్రమము దిగ్విజయంగా పూర్తి చేయించమని స్వామి వారిని మరొక్కసారి ప్రార్థిస్తున్నాను.

గమనిక : జిల్లా విద్యా విభాగ సమన్వయకర్తలు ఏవైనా సందేహములు ఉన్నచో రాష్ట్ర విద్యా విభాగ సమన్వయకర్తలు ప్రొ.వి.శకుంతల [ 9440639988] మరియు శ్రీ టి.మధుసూదనరావు [ 9493300488 ] గార్లను సంప్రదించవచ్చు.

సదా శ్రీసత్యసాయి భగవానుని సేవలో

(ఆర్. లక్ష్మణరావు)
రాష్ట్రాధ్యక్షులు
శ్రీ సత్యసాయి సేవా సంస్థలు, ఆంధ్రప్రదేశ్.

R Lakshmana Rao - State President, SSSSO AP
9440168606 Sri Sathya Saran, MIG - 8, APHB Colony, Old Srikakulam, Srikakulam - 532 001. sp.ap@ssssoindia.org rlaxmanarao@rediffmail.com

ఓం శ్రీ సాయిరాం

# శ్రీ సత్యసాయి సేవా సంస్థలు

## విద్యా విభాగము, ఆంధ్రప్రదేశ్

## శ్రీ సత్య సాయి రాష్ట్ర స్థాయి వ్యాస రచన పోటీలు

## కరపత్రము

గౌరవనీయులైన ప్రధానోపాధ్యాయులకు హృదయ పూర్వక నమస్కారములు !

భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో, స్వామి వారి శత జయంతి ఉత్సవములలో భాగంగా ఆంధ్ర రాష్ట్ర శ్రీ సత్యసాయి సేవా సంస్థలు, విద్యా విభాగము తరపున మానవతా విలువలతో కూడిన శ్రీ సత్యసాయి విద్యా విధానము యొక్క విశిష్టతను తెలియజేస్తూ ఆయా ప్రాంతములలోని విద్యా సంస్థలలో అంటే ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలలు మరియు డిగ్రీ కళాశాలలోని విద్యార్థులకు ప్రత్యేక వ్యాస రచన పోటీలు నిర్వహించదలచాము. ఈ కార్యక్రమము యొక్క ముఖ్య ఉద్దేశ్యము ఆయా విద్యా సంస్థలలో ఈనాటి ఆధునిక విద్యతో పాటు మానవతా విలువల యొక్క ఆవశ్యకతను వివరిస్తూ అటు విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయులకు ఒక అవగాహన నిమిత్తము మాత్రమే.

కావున ప్రధానోపాధ్యాయులు తమ అమూల్యమైన సహాయ సహకారములను అందించి వీలైనంత ఎక్కువ మంది విద్యార్థులు మీ మీ పాఠశాల / కళాశాలల నుండి పాల్గొను నట్లు చూడవలసినదిగా మనవి.

ఇట్లు

శ్రీ సత్యసాయి సేవలో

శ్రీ ..............................................................

కన్వీనర్ ,

శ్రీ సత్యసాయి సేవా సమితి , .......................................

...............................................జిల్లా .

ఫోన్ నెం.:.......................................

ఏమైనా సందేహములున్నచో క్రింది వారిని సంప్రదించగలరు.

పోటీలలో పాల్గొనువారికి సూచనలు :

ఈ వ్యాస రచన పోటీలు మూడు స్థాయిలలో ఈ క్రింద వివరించిన రీతిలో నిర్వహించబడతాయి.

- ముందుగా ప్రాంతీయ స్థాయిలో, తర్వాత జిల్లాస్థాయిలో చివరగా రాష్ట్రస్థాయిలో ఉంటాయి. ఈ పోటీలలో కేవలం ఒక్క పర్యాయము మాత్రమే పాల్గొన్నచో సరిపోతుంది. ఇందులో రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో గెలుపొందిన విద్యార్థులకు, 23-11-2022 ప్రశంసా పత్రంతో పాటు మెడల్ బహూకరించబడును.
- ఈ వ్యాస రచన తెలుగు మరియు ఆంగ్ల భాషలలో మాత్రమే అనుమతించబడును.
- సమితి/ప్రాంతీయ స్థాయి పోటీలు **22-09-2022** న నిర్వహించ బడతాయి.
- వ్యాసరచనకు సంబంధించి ఒక్క అంశము మాత్రమే ఇవ్వబడును. బాగా తర్ఫీదు అయి పాల్గొన వలెను.
- వ్యాసరచనకు సమయం 90 ని.లు. ఇందులో ఉన్నత పాఠశాల విద్యార్థులు 750 పదాలకు, కళాశాల విద్యార్థులు 1200 పదాలకు మరియు డిగ్రీ కళాశాల విద్యార్థులు 1500 పదాలకు మించరాదు.
- వ్యాసరచనకు కావలసిన కాగితములను నిర్వాహకులు ఇస్తారు. కలము , కొన్ని రకముల స్కెచ్ లు మిగిలిన సామాగ్రి విద్యార్థులు సమకూర్చుకొనవలెను.
- పోటీ సమయమునకు అరగంట ముందే సిద్ధంగా ఉండాలి.ఖచ్చితంగా సమయమును పాటించి పోటీని సంతృప్తిగా పూర్తి చేయునట్లు తర్ఫీదు అవ్వాలి. ఎటువంటి అధిక సమయం అనుమతించబడదు.
- పోటీలలో పాల్గొనునప్పుడు తల్లిదండ్రుల, ఆయా ఉపాధ్యాయుల ప్రమేయం ఉండరాదు.
- ఈ పోటీల ప్రధాన ఉద్దేశ్యం విద్యార్థులలో అంతర్లీనంగా దాగి ఉన్న ప్రతిభా పాటవాలను వెలికి తీయుటమే తప్ప గెలుపు మరియు ఓటములు భగవంతుని ఆశీస్సులుగా భావించాలి.
- సమితి స్థాయిలో, జిల్లా స్థాయిలో గెలుపొందిన మొదటి, రెండవ మరియు మూడవ స్థానాలలో ఉన్న విద్యార్థులకు బహుమతులు ఇవ్వబడును.

అర్హత ( Eligibility) :

- విద్యార్థులు ఆయా పాఠశాలలో/ కళాశాలలలో చదువుతున్నటువంటి తరగతి యొక్క Identity Card గుర్తింపు కార్డు కానీ లేదా ఆ తరగతిలో చదువుతున్నట్లు Study Certficate కానీ అందచేయాలి.
- పాఠశాలలో హాజరు కనీసం ఈ విద్యా సంవత్సరంలో 80 % ఉండాలి.
- మన మందిరములలో/ గృహములలో నిర్వహించు శ్రీ సత్యసాయి బాలవికాస్ విద్యార్థులు ఎవరైనా ఉంటే వారు కూడా ఆయా పాఠశాలల నుండి పాల్గొనవచ్చు.
- విద్యార్థులు ఒక్క సారి మాత్రమే పోటీలలో పాల్గొంటారు కనుక మీరు వ్రాస్తున్నటువంటి వ్యాసమును జాగ్రత్తగా, అందముగా [నీట్ నెస్ ] ఉండునట్లు చూసుకొనవలెను.

పాల్గొనవలసిన విద్యార్థులు :

- ఉన్నత పాఠశాల విద్యార్థులు : 6 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు విద్యార్థులు.
- జూనియర్ కళాశాల విద్యార్థులు : ఇంటర్మీడియట్, పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు.
- డిగ్రీ కళాశాల విద్యార్థులు : డిగ్రీ కళాశాలలు, ఇంజనీరింగ్, మెడికల్ మొదలైన కళాశాల విద్యార్థులు.

వ్యాస రచన పోటీకి అంశములు :

- **ఉన్నత పాఠశాల విద్యార్థులకు : మమకారముల పెన్నిధి మాతృమూర్తి – నా కృతజ్ఞత**

  For High School Students: My gratitude to Mother, embodiment of affection.
- **జూనియర్ కళాశాల విద్యార్థులకు : భారతీయ సంస్కృతి – ప్రత్యేకత**

  For Junior college Students: Uniqueness of Indian Culture.
- డిగ్రీ కళాశాల విద్యార్థులకు : నా జీవిత లక్ష్యము తద్వారా దేశాభివృద్ధి.

  For Graduation college Students: Accomplishing my aim leading to the Progress of India

ఫలితముల ప్రకటన :

- సమితి/ప్రాంతీయ స్థాయి ఫలితములు ప్రకటన : 10-10-2022.
- జిల్లా స్థాయి ఫలితములు ప్రకటన : 20-10-2022.
- రాష్ట్ర స్థాయి ఫలితములు ప్రకటన : 30-10-2022.